# India strongly condemns the terrorist attack on Sayed al-Shuhada Girls school in Kabul

May 09, 2021

## కాబూల్‌లోని సయ్యద్ అల్-షుహాదా బాలికల పాఠశాలపై ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించిన భారత్

మే 09, 2021

కాబూల్‌లోని సయ్యద్ అల్-షుహాదా బాలికల పాఠశాలపై నిన్న జరిగిన ఉగ్రవాద దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. పవిత్ర రంజాన్ మాసంలో జరిగిన ఈ దాడిలో 50 మందికి పైగా అమాయక విద్యార్థినులు ప్రాణాలు కోల్పోయారు. ఈ అనాగరిక దాడిలో ప్రాణాలు కోల్పోయిన యువ బాలికల కుటుంబాలు మరియు స్నేహితుల గురించే మేము ఆలోచిస్తున్నాం అలాగే ప్రార్థిస్తున్నాం.

యువ విద్యార్థినులను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా, ఈ దాడి ఆఫ్ఘనిస్తాన్ భవిష్యత్తుపై చేసినట్లయింది. గత రెండు దశాబ్దాలకు పైగా కాలంలో ఆఫ్ఘన్లు ఎంతో కష్టంతో, శ్రమతో సాధించిన విజయాలను నాశనం చేయాలన్న లక్ష్యంతోనే నేరస్తులు ఈ దాడికి ఒడిగట్టినట్లు స్పష్టమవుతోంది.

ఉగ్రవాద ఆశ్రయాలను నేలమట్టం చేయాల్సిన తక్షణ అవసరాన్ని అలాగే అర్థవంతమైన మరియు స్థిరమైన శాంతి పక్రియను రూపొందించడానికి దేశవ్యాప్తంగా వెంటనే సమగ్ర కాల్పుల విరమణ అవసరాన్ని ఈ ఉదంతం మరోసారి నొక్కిచెబుతోంది.

ఆఫ్ఘన్ యువత విద్యకు భారత్ ఎల్లప్పుడూ మద్దతిస్తూనే ఉంది అలాగే ఆఫ్ఘనిస్తాన్ ప్రగతి మరియు అభివృద్ధికి కట్టుబడి ఉంటుంది.

**న్యూఢిల్లీ**

**మే 09, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.